తహసీల్ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేస్తున్న ఆశ కార్యకర్తలు

ఉద్యోగ భద్రత కల్పించండి

- మేనిఫెస్టో అమలు చేయండి
- తహసీల్ ఎదుట ఆశ కార్యకర్తల నిరసన

పెగడపల్లి, మార్చి 17: ఎన్నికల మేనిఫెస్టోను కాంగ్రెస్ సర్కారు వెంటనే అమలు చేయాలని ఆశ కార్యకర్తలు డిమాండ్ చేశారు. ఈ బడ్జెట్ సమావేశాల్లో తమకు రూ.18వేల ఫిక్సిడ్ వేతనం అమలు చేయడంతో పాటు, ఉద్యోగ భద్రత, పదోన్నతి, పీఎఫ్, ఈఎస్ఐ వంటి సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేస్తూ సోమవారం మండల కేంద్రంలోని తహసీల్ కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. తర్వాత సమస్యలు పరిష్కరించాలని కోరుతూ తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు.

రోడ్డుపై మెడికల్ వేస్టేజ్

జగిత్యాల, మార్చి 17: జిల్లా కేంద్రంలోని శ్రీలత కిడ్నీ కేర్ సూపర్ స్పెషాలిటీ దవాఖానలోని బయో మెడికల్ వేస్టేజ్‌ను సోమవారం జంబిగద్దె సమీపంలోని బైపాస్ రోడ్డు పక్కన కెనాల్‌పై పారబోశారు. దీంతో జగిత్యాల మున్సిపల్ అధికారులు ఘటనా స్థలానికి చేరుకుని చెత్తను ట్రాక్టర్‌లో ఎత్తారు. శ్రీలత దవాఖాన నిర్వాహకులకు ₹5వేల జరిమానా విధించారు. మున్సిపల్ అధికారులు మాట్లాడుతూ, ఎవరైనా రోడ్డుపై చెత్త, బయో మెడికల్ వేస్టేజ్‌ను వేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

సమన్వయ కమిటీల ఏర్పాటు

సారంగాపూర్ (జగిత్యాల), మార్చి 17: సారంగాపూర్ మండలంలోని రేచపెల్లి, లచ్చానాయక్‌తండా, మ్యాడారం, బీమారెడ్డి గూడెం గ్రామాల్లో బీఆర్ఎస్ సమన్వయ కమిటీలను ఏర్పాటు చేశారు. ఇక్కడ పార్టీ మండలాధ్యక్షుడు తేలు రాజు, సీనియర్ నేతలు సాగి సత్యంరావు, ఎండబాట్ల ప్రసాద్, సాంబారి గంగాధర్, వొడ్నాల జగన్, కమిటీ సభ్యులు శాతల్ల రమేశ్, రాయమల్లు, ప్రభాకర్‌రెడ్డి, పురేళ్ల రాజు, భైరవేణి మహేశ్, రాజు, రాజన్న, రమేశ్, స్వామి ఉన్నారు.

కార్యవర్గం ఎన్నిక

సారంగాపూర్ (జగిత్యాల), మార్చి 1: బీర్‌పూర్ మండల ఆర్ఎంపీ, పీఎంపీ ఎన్నికలు సోమవారం జిల్లాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. అధ్యక్షుడిగా కంది చంద్రశేఖర్‌రావు, ప్రధాన కార్యదర్శిగా బొల్లె శేఖర్, కోశాధికారిగా మామిడిపల్లి మహేందర్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన కార్యవర్గానికి సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

వివాహిత బలవన్మరణం

కథలాపూర్, మార్చి 17: తాండ్రాల గ్రామానికి చెందిన కాసారపు రాజగంగు (50)ఆత్మహత్య చేసుకున్నది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. రాజగంగు గ్రామంలో బీడీలు చేస్తుండేది. భర్త, కుమారుడికి సరైన ఉపాధిలేకపోవడంతో కుటుంబ పోషణ గడవడం కష్టంగా మారింది. దీంతో మనస్థాపానికి గురైన రాజగంగు సోమవారం మధ్యాహ్నం తన ఇంట్లో ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. రాజగంగు తల్లి మల్లవ్వ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ నవీన్‌కుమార్ తెలిపారు.

కుక్కల స్వైరవిహారం

- 16 గొర్రెలు మృతి

మెట్‌పల్లి రూరల్, మార్చి 17: వేంపేట గ్రామంలో చెందిన రాచర్ల అంజయ్యకు చెందిన గొర్రెల మందపై సోమవారం కుక్కల స్వైర విహారం చేశాయి. కుక్కల దాడిలో మందలోని 16 గొర్రెలు మృతి చెందగా, 8 మేకలకు తీవ్ర గాయాలయ్యాయి. మండల పశువైద్యాధికారి మనీషా పటేల్ కుక్కల దాడిలో గాయపడిన జీవాలకు వైద్య పరీక్షలు చేశారు. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వపరంగా ఆదుకుంటామని చేస్తానని బ్లాక్ కాంగ్రెస్ మహేందర్ రెడ్డి హామీ ఇచ్చారు. ఇక్కడ ఎంపీడీవో కాంతయ్య, పశు వైద్య సిబ్బంది రవి, రమాదేవి, మోహన్, బూమాచారి, రైతులు రాములు, బద్ధం స్వామిరెడ్డి ఉన్నారు.

ఆత్మీయ సన్మానం

మారుతీనగర్, మార్చి 17: మెట్‌పల్లి గీతా పారిశ్రామిక సంఘ అధ్యక్షుడి ఎన్నికైన పూదరి సుధాకర్‌గౌడ్‌ను పలు గ్రామాలకు చెందిన గౌడ్ సంఘ సభ్యులు, నాయకులు సోమవారం ఆయన స్వగృహంలో కలిసి శుభాకాంక్షలు తెలిపి సన్మానించారు. ఇక్కడ ఆయా గ్రామాల గౌడ్ సంఘం నాయకులు నారాయణగౌడ్, శ్రీనివాస్‌గౌడ్, అంజాగౌడ్, దశరథం, సురేందర్, రవి తదితరులు ఉన్నారు.

నియామకం

మెట్‌పల్లి, మార్చి17: వాసవి క్లబ్ గ్రేటర్ మెట్‌పల్లి శాఖ నూతన అధ్యక్షుడిగా కొండూరి రాజేశ్, ప్రధాన కార్యదర్శిగా కోటగిరి రవి, ఉపాధ్యక్షుడిగా జల్లా నవీన్, కోశాధికారిగా ముక్క నరేశ్ నియమితులయ్యారు. సోమవారం నూతన కార్యవర్గాన్ని ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షుడు మైలారపు లింబాద్రి, పట్టణాధ్యక్షుడు మైలారపు రాంబాబు శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED
PLOT FOR SALE

★హైదరాబాద్‌లో మరో న్యూయార్క్ లాంటి 4వ సిటీ మహేశ్వరం, ముచ్చర్ల, కందుకూరులో ప్లాట్లు, విల్లాలు & ఇండ్లు అమ్మబడును. శ్రీశైలం హైవేకి మహర్దశ... ఆలస్యం చేయకండి... నేడు తక్కువ ధరలో కొనండి - రేపు కోటీశ్వరులు కండి. మహేశ్వరంలో ఓపెన్ ప్లాట్ రూ. 6,000/-కే గజం. సంప్ర: 8008091512.
NT-330660

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 9182 777 571
9182 777 189

సమస్యలు సత్వరమే పరిష్కరించాలి

జగిత్యాల టౌన్: కలెక్టర్ బీ సత్యప్రసాద్‌కు వినతిపత్రం అందజేస్తున్న భారత్ సురక్షా సమితి నాయకులు

- కలెక్టర్ బీ సత్యప్రసాద్
- ప్రజావాణిలో దరఖాస్తుల స్వీకరణ

జగిత్యాల టౌన్, మార్చి 17: ప్రజావాణిలో ప్రజల నుంచి స్వీకరించిన అర్జీలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ బీ సత్యప్రసాద్ అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణిలో ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించి, సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ప్రజావాణికి మొత్తం 35 ఫిర్యాదులు, వినతులు వచ్చినట్లు తెలిపారు. ఇక్కడ అదనపు కలెక్టర్ బీఎస్ లత, ఆర్డీవోలు మధుసూదన్, దివాకర్‌రెడ్డి, కలెక్టరేట్ ఏవో హాకీం ఉన్నారు.

రుణమాఫీపై స్పష్టమైన ప్రకటన చేయాలి

అసెంబ్లీ సమావేశాల్లో రైతు రుణమాఫీపై స్పష్టమైన ప్రకనట చేయాలని కలెక్టర్ బీ సత్యప్రసాద్‌కు రైతు ఐక్యవేదిక ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పించారు. రైతు ఐక్యవేదిక రాష్ట్ర నేత పన్నాల తిరుపతిరెడ్డి మాట్లాడుతూ, రుణమాఫీ పూర్తయిందంటూ అబద్ధపు ప్రచారాలు చేస్తున్నారని.. కానీ వాస్తవిక పరిస్థితుల్లో క్షేత్రస్థాయిలో వేరేలా ఉన్నాయన్నారు. ఒకసారి గ్రామ స్థాయిలో ప్రజాపాలన కార్యక్రమం నిర్వహించి వాస్తవిక పరిస్థితులు తెలుసుకోవాలన్నారు. జిల్లాలో 60శాతం మందికి మాత్రమే రుణమాఫీ అయిందని, ఇంకా 40 శాతం మందికి మాఫీ కాలేదన్నారు. ఇక్కడ రైతు ఐక్యవేదిక రాష్ట్ర ఉపాధ్యక్షుడు మిట్టపెల్లి తిరుపతిరెడ్డి, ప్రధాన కార్యదర్శి కర్నె రాజేందర్‌రెడ్డి, ఇప్ప రాజేందర్‌రెడ్డి, తురగ శ్రీధర్‌రెడ్డి, రాగుల లింగారెడ్డి, నోముల నర్సింహారెడ్డి, చందు, లక్ష్మారెడ్డి, వెంకన్న ఉన్నారు.

రోడ్డు విస్తరణ పనులు చేపట్టాలి

యావర్ రోడ్డు విస్తరణ పనులు వెంటనే చేపట్టాలి. యావర్ రోడ్డు విస్తరణ నినాదం కేవలం ఎన్నికల హామీగానే మారిపోయింది. రోడ్డు వెడల్పు లేక ఎంతో మంది రోడ్డు ప్రమాదాలకు గురై మృతి చెందుతున్నా.. అధికార పార్టీ నేతలు పట్టించుకోవడం లేదు. గత ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు పాత బస్టాండ్ నుంచి కొత్త బస్టాండ్ వరకు రోడ్డు విస్తరణ చేపట్టాలి.

- పసీఎస్ రాజు, మాజీ కౌన్సిలర్

అధికారులపై చర్యలు తీసుకోవాలి

జగిత్యాల, మార్చి 16: జిల్లా కేంద్రంలోని ధర్మపురి రోడ్డులోని ఒకటో వార్డులో సర్వే నంబర్ 62లో ఏనుగుల రాజమల్లయ్య మున్సిపల్ నుంచి అనుమతులు లేకుండానే పదేండ్ల క్రితం మూడు అంతస్తుల భవనాన్ని నిర్మించాడు. ఇదివరకే నిర్మించి ఉన్న భవనానికి ఈ నెల 1న మున్సిపల్ అధికారులు నూతన భవన నిర్మాణ అనుమతులు ఇచ్చారు. ప్రభుత్వాన్ని మోసం చేసిన రాజమల్లయ్యతోపాటు అవినీతికి పాల్పడిన అధికారులపై చర్యలు తీసుకోవాలని పట్టణానికి చెందిన భగవాన్ రాజ్ సోమవారం కలెక్టరేట్‌లో కలెక్టర్‌కు ఫిర్యాదు చేశాడు. అధికారులతో విచారణ చేయించి తగిన చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.

శిఖం భుములను కాపాడాలి

జగిత్యాల టవర్ సర్కిల్, మార్చి 17: కొడిమ్యాల మండలం నమిలికొండ, జాఫర్‌ఖాన్ చెరువు శిఖం భుములను భూ అక్రమదారుల నుంచి కాపాడాలని సీపీఎం నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం వారు జిల్లా కేంద్రంలో నిర్వహించిన ప్రజావాణిలో జగిత్యాల జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. ఇక్కడ జిల్లా కార్యదర్శి పుప్పాల శ్రీకాంత్, కమిటీ సభ్యుడు కోమటి చంద్రశేఖర్, నాయకులు వెంకటాచారి, మహ్మద్, సాగునీటి సంఘం మాజీ వైస్ చైర్మన్ ల్వాతాకుల లక్ష్మీ రెడ్డి, అముదాల లింగారెడ్డి, బాబు రెడ్డి, ఆనందం, తదితరులు ఉన్నారు.

రైతు రుణమాఫీపై స్పష్టమైన ప్రకటన చేయాలని కలెక్టరేట్ ఎదుట నినదిస్తున్న రైతు ఐక్యవేదిక నాయకులు

పసుపు ధర @ ₹11 వేలు

మెట్‌పల్లి, మార్చి17: మెట్‌పల్లి వ్యవసాయ మార్కెట్‌లో హోలీ సెలవుల తర్వాత సోమవారం పసుపు క్రయవిక్రయాలు పునఃప్రారంభమయ్యాయి. పసుపు కాడి (కొమ్ము) క్వింటాల్‌కు గరిష్టంగా ₹11వేలు, కనిష్టంగా ₹8వేల ధర పలికింది. అదే విధంగా పసుపు మండ(గోల)కు గరిష్టంగా ₹9,551, కనిష్టంగా ₹7,001, చూర రకానికి క్వింటాల్‌కు గరిష్టంగా ₹9,151, కనిష్టంగా ₹7వేల ధర లభించింది. ఈ క్రమంలో సోమవారం ఒక్క రోజే 1,882 క్వింటాళ్ల పసుపు కొనుగోలు చేశామని, ఇప్పటి వరకు మార్కెట్‌లో 22,304 క్వింటాళ్ల పసుపు కొనామని మార్కెట్ కమిటీ కార్యదర్శి ఇంద్రసేనారెడ్డి తెలిపారు.

అర్థిక సాయం

మల్యాల (కొడిమ్యాల), మార్చి 17: మల్యాల మండల కేంద్రంలో ఆదివారం రాత్రి సట్ట లతకు చెందిన ఇల్లు షార్ట్‌సర్క్యూట్‌తో దగ్ధమైంది. ఈ ప్రమాదంలో ఇంట్లో రెండు తులాల బంగారం, విలువైన సామగ్రి కాలిపోయాయి. ఈ సందర్భంగా బాధిత కుటుంబానికి నెలకు సరిపడా నిత్యావసర సరుకులు, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం సూచన మేరకు కాంగ్రెస్ నాయకులు ₹5వేల నగదు అందజేశారు. ఇక్కడ హెల్పింగ్ సొసైటీ సభ్యులు వెంకటేశ్, కిషన్, తిరుపతి, వినయ్, మధు, కాంగ్రెస్ నాయకులు బత్తిని శ్రీనివాస్, శనిగారపు తిరుపతి, బాబు, వినయ్, వెంకటేశ్ ఉన్నారు.

కేటీఆర్ ఫ్లెక్సీకి పాలాభిషేకం

కొడిమ్యాల, మార్చి 17: బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి జగదీశ్వర్‌రెడ్డి దిష్టిబొమ్మలను ఆదివారం కాంగ్రెస్ నాయకులు దగ్ధం చేయడాన్ని బీఆర్ఎస్ నాయకులు ఖండించారు. ఈ క్రమంలో సోమవారం కొడిమ్యాల, మల్యాల మండల కేంద్రాల్లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఫ్లెక్సీకి బీఆర్ఎస్ నేతలు పాలాభిషేకం చేశారు. కొడిమ్యాలలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పులి వెంకటేశంగౌడ్, నేతలు కొత్తూరి స్వామి, మొగిలిపాలెం రమేశ్, అక్బర్, రాచకొండ చంద్రమోహన్, బైరి వెంకటి, బొడ్డు ప్రవీణ్, గుండు మహేశ్, మల్యాలలో పార్టీ మండలాధ్యక్షుడు జనగాం శ్రీనివాస్, నేతలు బద్ధం తిరుపతిరెడ్డి, మధుసూదన్‌రావు, గడ్డం రాజేశం, త్రీనాథ్, తిరుపతిగౌడ్. శ్రీనివాస్, చంద్, అనిల్‌రెడ్డి, మల్లేశం, సంజీవ్, శేర్ల తిరుపతి, శేఖర్ ఉన్నారు.

కొడిమ్యాలలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఫ్లెక్సీకి పాలాభిషేకం చేస్తున్న నాయకులు

మల్యాలలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఫ్లెక్సీకి పాలాభిషేకం చేస్తున్న నాయకులు

ఆర్టీసీ ఉద్యోగులకు మజ్జిగ పంపిణీ

కోరుట్ల, మార్చి 17: పట్టణంలోని టీజీ ఆర్టీసీ డిపోలో సోమవారం ఉద్యోగులకు ప్రభుత్వం అమలు చేస్తున్న మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని డిపో మేనేజర్ మనోహర్ ప్రారంభించారు. వేసవికాలం పూర్తయే వరకు ఉద్యోగులకు ప్రతిరోజు మజ్జిగ ప్యాకెట్లు అందించనున్నట్లు డీఎం తెలిపారు. ఇక్కడ ట్రాఫిక్ సూపరింటెండెంట్ లక్ష్మయ్య, అసిస్టెంట్ మెకానికల్ ఫోర్‌మెన్ సాదిక్‌అలీ, ఆఫీస్ సూపరింటెండెంట్ గంగారాం, డిప్యూటీ సూపరింటెండెంట్ బాబు, సెక్యూరిటీ హెడ్ కానిస్టేబుల్ ప్రేమ్‌సాగర్, తదితరులు ఉన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

మేడిపల్లి, మార్చి 17: మండల కేంద్రానికి చెందిన చెప్యాల నరేశ్ ఆదివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడి జగిత్యాల పట్టణంలోని ఓ దవాఖానలో చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న మాజీ జడ్పీటీసీ కుందారపు జలంధర్, మాజీ ఎంపీపీ మకిలి ఇజ్రాయిల్ సోమవారం దవాఖానకు వెళ్లి నరేశ్‌ను పరామర్శించారు. ఇక్కడ నాయకులు చేపూరి నాగరాజు, బలగం రాజేశ్, దోనిపాల శంకర్, మార్గం నవీన్, మధుకర్, మ్యాకల రాజు, ఆర్మూరి లతీఫ్, అంతడుపుల తిరుపతి, బంగారు దీపక్ తదితరులు ఉన్నారు.

జాతరకు వెళ్తుండగా..

- రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకుల మృతి

హసన్‌పర్తి, మార్చి 17: రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు మృతి చెందగా, మరొకరి తీవ్ర గాయాలైన ఘటన ముచ్చర్ల శివారులో జరిగింది. ఎస్ఐ దేవేందర్ కథనం ప్రకారం.. పడమరకోట ఖిలా వరంగల్‌కు చెందిన మేకల సుశాంత్(19), మంచిర్యాల జిల్లా చెన్నూరు మండలం పొక్కూరుకు చెందిన చెన్నగుల తాండ్ర విజయ్(19), జగిత్యాల జిల్లా ధర్మపురి మండలం జైన గ్రామానికి చెందిన చెన్నాగుల వర్ధన్(18) పరకాలలోని హాస్టల్‌లో ఉంటూ చదువుకుంటున్నారు. ఈ ముగ్గురు బైక్‌లపై మరో స్నేహితుడితో కలిసి ఆదివారం రాత్రి 9.30 గంటల సమయంలో హనుమకొండలోని ఎర్రగట్టుగుట్ట జాతరకు వెళ్తున్నారు. ముచ్చర్ల శివారులో కొత్తగా నిర్మిస్తున్న రోడ్డు వద్ద గుర్తు తెలియని వాహనం ముగ్గురు ప్రయాణిస్తున్న బైకును ఢీకొనడంతో కిందపడిపోయారు. గమనించిన తోటి స్నేహితులు వెంటనే 108కి సమాచారం ఇచ్చారు. క్షతగాత్రులను ఎంజీఎం దవాఖానకు తరలించగా, సుశాంత్ అప్పటికే మృతిచెందాడు. విజయ్ కూడా చికిత్స పొందుతూ మరణించాడు. వర్ధన్ చికిత్స పొందుతున్నాడు. ఈ మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

సేవకు మారుపేరు వాసవి క్లబ్

మెట్‌పల్లి టౌన్, మార్చి 17: సేవకు మారు పేరు అయిన వాసవి క్లబ్ సేవా కార్యక్రమాలు సమాజంలో శాశ్వతంగా నిలిచేలా ఉండాలని జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు మైలారపు లింబాద్రి పేర్కొన్నారు. మెట్‌పల్లి వాసవి క్లబ్ నూతన కార్యవర్గాన్ని సోమవారం ఆర్యవైశ్య పట్టణాధ్యక్షుడు మైలారపు రాంబాబుతో కలిసి సన్మానించి, అభినందించారు. ఇక్కడ మెట్‌పల్లి వాసవి క్లబ్ గేటర్ అధ్యక్షుడు కొండూరి రాజేశ్, కార్యదర్శి కోటగిరి రవి, కోశాధికారి ముక్క నరేశ్, ఉపాధ్యక్షుడు జిల్లా నవీన్, సభ్యులు, తదితరులు ఉన్నారు.

రాయితీపై వ్యవసాయ యంత్రాలు

జగిత్యాల టౌన్, మార్చి 17: కేంద్ర ప్రభుత్వ వ్యవసాయ యాంత్రీకరణ ఉప పథకం (ఎస్ఎంఏఎం) కింద మహిళా రైతులకు రాయితీపై వ్యవసాయ యంత్రాలు, పరికరాలు అందివ్వనున్నట్లు జిల్లా వ్యవసాయాధికారి పీ ప్రదీప్‌రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లాకు రూ.78.79లక్షల నిధులు మంజూరయ్యాయని, ఈ నెల 25లోగా లబ్ధిదారులను ఎంపిక చేయాలన్నారు. ఈ మేరకు మహిళా రైతుల నుంచి దరఖాస్తులను తీసుకోవాలని సూచించారు.

వ్యక్తిత్వమే విజయానికి మూలం

జగిత్యాల, మార్చి 17: విలువలతో కూడిన వ్యక్తిత్వమే విజయానికి మూలమని సైకాలజిస్ట్, వ్యక్తిత్వ వికాస శిక్షణ నిపుణుడు డా అడ్డిగ శ్రీనివాస్ సూచించారు. తెలంగాణ స్కిల్ నాలెడ్జ్ సెంటర్ ఆధ్వర్యంలో సోమవారం ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల (స్వ యం ప్రతిపత్తి) జగిత్యాల సెమినార్‌హాల్‌లో కళాశాల ప్రిన్సిపల్ డా కేరామ కృష్ణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థినులకు వ్యక్తిత్వ వికాసంపై శిక్షణ అందించారు. అనంతరం తెలంగాణ స్కిల్ నాలెడ్జ్ సెంటర్, ప్లేస్‌మెంట్ సెల్ ఆధ్వర్యంలో నిర్వహించిన జాబ్‌మేళా ఎన్నికైన వారికి నియామక పత్రాలు అందజేశారు. ఇక్కడ తెలంగాణ స్కిల్ నాలెడ్జ్ సెంటర్ కోఆర్డినేటర్ జీ నీరజ, సీనియర్ అధ్యాపకులు డా ప్రమోద్ కుమార్, జీ చంద్రయ్య, ఎంఏ రహీమ్, డా వీ వరప్రసాద్, డాక్టర్ వాసవి, రామచంద్రం, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు సంగీతరాణి, డా శ్రీలత, మల్లికార్జున్, డా జమున, టీఎస్‌కేసీ మెంటర్ తిరుపతి, తదితరులు ఉన్నారు.

నిందితులను శిక్షించాలి

జగిత్యాల రూరల్, మార్చి 17: సారంగాపూర్ మండలం నాగూనూరులో ఈ నెల 7న అర్ధరాత్రి అంబేద్కర్ విగ్రహాన్ని అవమానించిన దుండగులను కఠినంగా శిక్షించాలని అంబేద్కర్ సంఘం నేతలు సోమవారం జగిత్యాలలో డీఎస్పీకి వినతిపత్రం అందించారు. ఇక్కడ మేడిపల్లి మాజీ ఎంపీపీ ఇజ్రాయిల్, దుమాల రాజ్‌కుమార్, బీఎస్పీ వర్కింగ్ ప్రెసిడెంట్ బొల్లంపల్లి సంపత్‌కుమార్, తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు కొంగర పవన్, కళాకారుల జిల్లా అధ్యక్షుడు మారపల్లి శ్రీధర్, ప్రధాన కార్యదర్శి గజ్జెల రాజు, మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు శ్రీహరి, మండలాధ్యక్షుడు దీపక్, తదితరులు ఉన్నారు.

'హైమాస్ట్' వెలుగులేవీ?

- బతికపల్లిలో వెలుగని వీధిదీపాలు
- ఇబ్బందుల్లో వాహనదారులు

బతికపల్లి నాలుగు రోడ్ల చౌరస్తా వద్ద వెలుగని హైమాస్ట్ లైట్లు

పెగడపల్లి, మార్చి 17: మండలంలోని బతికపల్లి సమీపంలో గల లింగాపూర్, సుద్దపల్లి, మ్యాడంపల్లి, బతికపల్లికి వెళ్లే నాలుగు రోడ్ల చౌరస్తా వద్ద హైమాస్ట్ లైట్లు గతంలో ఏర్పాటు చేశారు. అయితే కొంతకాలంగా నాలుగు రోడ్ల చౌరస్తా వద్ద ఉన్న ఈ హైమాస్ట్ లైట్లు వెలుగడం లేదు. దీంతో వాహనదారులు, గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నాలుగు లైట్లు హై ఓల్టేజీ సమస్యతో పగిలిపోయినట్లు గ్రామస్తులు చెబుతున్నారు. ఇప్పటికైనా గ్రామ పంచాయతీ అధికారులు స్పందించి హైమాస్ట్ లైట్లు వెలిగేలా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు, వాహనదారులు కోరుతున్నారు.

బైక్ అదుపు తప్పి.. చెట్టును ఢీకొట్టి..

మల్లాపూర్, మార్చి 17: ముత్యంపేట శివారులోని జరిగిన రోడ్డు ప్రమాదంలో ప్రమాదవశాత్తూ ఓ యువకుడు మృతి చెందాడు. మెట్‌పల్లి సీఐ నిరంజన్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. మెట్‌పల్లి పట్టణానికి చెందిన గోనెల రాజ్‌కుమార్ (28) రాఘవపేట గ్రామంలో తన బంధువుల ఇంటికివచ్చి తిరిగి తన ద్విచక్ర వాహనంపై మెట్‌పల్లికి బయలుదేరాడు. ఈ క్రమంలో ముత్యంపేట శివారుకు చేరుకోగానే ద్విచక్ర వాహనం అదుపు తప్పి.. ప్రమాదవశాత్తూ ఓ చెట్టుకు ఢీకొట్టడంతో తీవ్రంగా గాయపడ్డాడు. ఈ క్రమంలో నిజామాబాద్‌లోని ఓ ప్రైవేట్ దవాఖానలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. రాజ్‌కుమార్ తండ్రి రమేశ్ పిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

ఆలోచనను విరమించుకోవాలి

జగిత్యాల, మార్చి 17: కేంద్ర ప్రభుత్వం ప్రైవేటీకరణ విధానాల ద్వారా ఐసీడీఎస్‌ను క్రమంగా నిర్వీర్యం చేయాలనే ఆలోచనను విరమించుకోవాలని అంగన్‌వాడీ యూనియన్ (సీఐటీయూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జయలక్ష్మి డిమాండ్ చేశారు. అసెంబ్లీ సమావేశాల సందర్భంగా అంగన్‌వాడీల సమస్యలపై చర్చించి, బడ్జెట్ పెంచాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర వ్యాప్తంగా ఈ నెల 17, 18 తేదీల్లో కలెక్టరేట్ల వద్ద ధర్నాలకు రాష్ట్ర కమిటీ పిలుపునిచ్చింది. ఈ క్రమంలో జగిత్యాల కలెక్టర్ కార్యాలయం ఎదుట జిల్లా అధ్యక్షురాలు ఏ రజిత అధ్యక్షతన ధర్నా నిర్వహించారు. ఇక్కడ సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి పుప్పాల శ్రీకాంత్, జిల్లా కోకన్వీనర్ కోమటి చంద్రశేఖర్, యూనియన్ జిల్లా కార్యదర్శి స్వప్న, జయప్రద, స్వప్న, సరిత, మరియ, మణెమ్మ, గంగా జమున, ఆదిలక్ష్మి, తదితరులు ఉన్నారు.

ఉత్తర దిగ్యాత్రలో భాగంగా పూజలు నిర్వహిస్తున్న పండితులు

వైభవంగా స్వామివారి ఉత్తర దిగ్యాత్ర

ధర్మపురి, మార్చి 17: ధర్మపురి లక్ష్మీనరసింహస్వామివారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం లక్ష్మీనరసింహ స్వామివారి ఉత్తర దిగ్యాత్ర కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. స్వామివార్ల ఉత్సవమూర్తులను సేవపై ఉంచి ఉసిరిక వాగు వద్దకు శోభాయాత్రగా చేరుకున్నారు. వేదికపై ఉత్సవమూర్తులకు యజ్ఞాచార్యులు, పండితులు, అర్చకులు ప్రత్యేక పూజలు చేశారు. తర్వాత దేవస్థానం వరకు శోభాయాత్రగా తీసుకెళ్లగా, మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికారు. ఇక్కడ ఈవో సంకటాల శ్రీనివాస్, ధర్మకర్తల మండలి చైర్మన్ జక్కు రవీందర్, దేవస్థాన ఉప ప్రధాన అర్చకుడు నేరెళ్ల శ్రీనివాసాచార్య, వేద పండితుడు బొజ్జ రమేశ్‌శర్మ, సూపరింటెండెంట్ కిరణ్‌కుమార్, సీనియర్ అసిస్టెంట్ అలువాల శ్రీనివాస్, ధర్మకర్తలు, తదితరులు ఉన్నారు.

అష్టలక్ష్మీ ఆలయంలో పూజలు

ఆలయంలో పూజలు చేస్తున్న విద్యాసాగర్‌రావుదంపతులు

కోరుట్ల, మార్చి 17: పట్టణంలోని అష్టలక్ష్మీ సహిత లక్ష్మీనారాయణస్వామి దేవాలయంలో సోమవారం ఆలయ బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు-సరోజన దంపతులు ప్రత్యేక పూజలు చేశారు. మాజీ ఎమ్మెల్యే దంపతులకు ఆలయ అర్చకులు స్వామివారి ప్రసాదం అందజేసి ఆశీర్వదించారు.

సబ్ ప్లాన్ నిధులు అందించడంలో విఫలం

జగిత్యాల, మార్చి 17: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సబ్‌ప్లాన్ నిధులను అందించడంలో పూర్తిగా విఫలమైనట్లు డీహెచ్‌పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి భూమేశ్వర్ పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలోని మాదిగ సంఘంలో జరిగిన డీహెచ్ పీఎస్ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. జిల్లా అధ్యక్షుడు మొణుగూరి హనుమంత